**PM-KUSUM పథకం యొక్క Component-A సోలార్ పవర్ జనరేటర్స్ (SPGs) కొరకు ముందుగా నిర్ణయించిన విద్యుత్ ధరను రూ. 3.13/kWh నుంచి రూ 2.98/kWh లకు సవరణను కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై S.No.400 T విజయ లక్ష్మి, 426. A వర్షిత్ గారి సూచనలు/సలహాలకు సమాధానాలు**

| క్రమ సంఖ్య | అభ్యంతరాలు /సూచనలు | TGDISCOMs – సమాధానాలు |
|---|---|---|
| | **ఆధారం: చట్టబద్ధమైన ఆశాభావం (Legitimate Expectation)**<br><br>రాష్ట్రం ప్రకటించిన విధానం మరియు నిర్ధయించిన తారిఫ్ ఆధారంగా రైతులు పెట్టుబడులు పెట్టినపుడు, ఆ హామీ కొనసాగుతుందనే చట్టబద్ధమైన ఆశాభావం ఏర్పడుతుంది. బలమైన చట్టపరమైన అవసరం లేకుండా ఆ ఆశాభావాన్ని భంగం చేయడం తగదు.<br><br>అందువల్ల, గౌరవ కమిషన్ పిటిషన్‌ను తిరస్కరించి, ప్రస్తుత తారిఫ్‌ను కొనసాగించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. | ప్రస్తుత పిటిషన్ టారిఫ్‌లో ఎలాంటి ఏకపక్ష లేదా అనియంత్రిత సవరణను కోరడం లేదని TGDISCOMలు సమర్పిస్తున్నాయి TGDISCOMలు మరియు డెవలపర్‌ల మధ్య కుదిరిన PPAలలోని క్లాజ్ 13.1.1.eలో "Change of Law " అనే నిబంధన ఉంది, అది ఈ క్రింది విధంగా పేర్కొంటుంది: "పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడానికి మరియు SPG ద్వారా పవర్ ప్రాజెక్ట్ నుండి విద్యుత్ సరఫరా చేయడానికి వర్తించే ఏవైనా సుంకాలు మరియు సెస్‌లతో సహా ఏవైనా పన్నుల రేట్లలో ఏదైనా మార్పు లేదా ఏదైనా కొత్త పన్నును ప్రవేశపెట్టడం, ఇవి ప్రాజెక్ట్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి." పై నిబంధన, చట్టం/పన్ను సంబంధిత మార్పుల వల్లా కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయడానికి వీలు కల్పిస్తుంది.<br><br>పునరుత్పాదక ఇంధన పరికరాలపై GSTని 12% నుండి 5%కి తగ్గించడం అనేది, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (PPAs) సంబంధిత నిబంధనల పరిధిలో "చట్టంలో మార్పు" (Change in Law) అనే అంశం కిందకు వస్తుంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (CERC) కూడా తన 04.11.2025 నాటి స్వయంగా స్వీకరించిన (suo-motu) ఉత్తర్వులో (పిటిషన్ నం. 13/SM/2025), ఈ GST తగ్గింపును PPA నిబంధనల ప్రకారం "చట్టంలో మార్పు"గా |

| | | |
|---|---|---|
| | | గుర్తించింది. ఇదే సూత్రాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాలు కూడా ఈ GST ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించే దిశగా చర్యలు చేపట్టాయి.<br><br>ఈ పిటిషన్ యొక్క ఉద్దేశ్యం పీపీఏ కింద ఉన్న హక్కులు మరియు బాధ్యతలను మార్చడం కాదు, కానీ డెవలపర్‌లకు సహేతుకమైన రాబడిని కొనసాగిస్తూనే, తగ్గిన ప్రాజెక్ట్ ఖర్చుల వల్ల కలిగే ప్రయోజనాలు వినియోగదారులకు సముచితంగా అందేలా చూడటమే.<br><br>చట్టబద్ధమైన ఆశాభావం (Legitimate Expectation)కు సంబంధించి — టారిఫ్ నిర్ణయంలోనే 'Change in Law' నిబంధన (క్లాజ్ 13.1.1.e) అంతర్భాగంగా ఉంది; అనగా వ్యయ అంశాల్లో మార్పు జరిగితే టారిఫ్ సర్దుబాటు జరగవచ్చునేది ఇరు పక్షాలకు ముందుగానే తెలిసిన విషయం. కావున, ఈ నిబంధన ప్రకారం చేసే GST బదిలీ చట్టబద్ధమైన ఆశాభావానికి విరుద్ధం కాదు. అంతేకాక ఇది ఏకపక్ష చర్య కాదు — CERC 04.11.2025 నాటి ఉత్తర్వు అనే బలమైన చట్టపరమైన ఆధారంతో కూడినది. రూ. 3.13/kWh 14% RoEతో కూడిన లెవలైజ్డ్ టారిఫ్ కావడంతో, డెవలపర్‌కు అంగీకరించిన సహేతుకమైన రాబడి కొనసాగుతుంది కాబట్టి పెట్టుబడులకు రక్షణ ఉంటుంది. |